APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శుక్రవారం 18-07-2025

సంపుటి : 16 | సంచిక : 228 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## బోనం ఎత్తిన నిజామాబాద్ సిపి

ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగ

తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి నిదర్శనం బోనాలు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

లోపలి పేజీల్లో..









## రాయలసీమ రైతాంగానికి

# వరాల జల్లు

నంద్యాలలో నీటి వినియోగదారులతో భారీ బహిరంగ సభ

### సీఎం చంద్రబాబు

### సీమకు నీళ్లుఇచ్చే ఆనందం, తృప్తి మరిచిపోలేను

- హంద్రీ నీవా కాల్వ విస్తరణ పనులకు కృష్ణా జలాలు విడుదల
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సక్సెస్
- జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రానా పోలీసు వ్యవస్థ ద్వారా సీఎం పర్యటన
- రాయలసీమ రైతాంగానికి వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి
- నందికొట్కూర్‌లో సమావేశమైన సీఎం చంద్రబాబు

**నంద్యాల, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గంలో జల హారతి కార్యక్రమంలో భాగంగా రైతు ప్రతి ఎకరాకు నీళ్లు అందించే కార్యక్రమంలో భాగంగా గురువారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్లూరు గ్రామం నుండి మల్యాల ఎత్తిపోతల వద్ద స్విచ్ ఆన్ చేసి హంద్రీనీవాకు నీరు విడుదల చేశారు. (మిగతా 3 వ పేజీలో)









## కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటు
- రూ.8 వేల కోట్లతో రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు
- హైదరాబాద్ డ్రైపోర్ట్-బందరు రైలు మార్గం
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు డిమాండ్
- నూతన రైలు మార్గాలతో ప్రాంతీయ అభివృద్ధి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ ప్రాజెక్ట్, మైక్రో డిస్‌ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్‌కు ఆమోదం తెలపాలని కోరారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల (మిగతా 2వ పేజీలో)



## స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో ఆంధ్రప్రదేశ్

### గార్బేజ్ ఫ్రీ సిటీ సెవెన్ స్టార్ అందుకున్న విజయవాడ

**విజయవాడ, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :** న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో, గురువారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర హేచ్ ఎం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ (మిగతా 2వ పేజీలో)



## ఉర్జా మంథన్-2025

**తెలంగాణలో సీజీడీ నెట్‌వర్క్ విస్తరణకు శ్రీధర్ బాబు ఆదేశం**

**ఉర్జా మంథన్-2025లో మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు**


**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :** హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను విస్తరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం (మిగతా 2వ పేజీలో)



సిట్ నోటీసులపై స్పందించిన బండి సంజయ్.. 2



ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపీబీ సమావేశం 4

నేడు ఆమోదించిన 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగాల కల్పన

# ఉర్జా మంథన్-2025

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జా మంథన్-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చించారు. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. మన రాష్ట్రం నుంచి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను మంత్రి వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సీటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనలు

### నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ల విస్తరణ:

హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని అభిప్రాయపడ్డారు. బీజీఎల్‌లో మరిన్ని సీజీఎన్జీ స్టేషన్లు, పెట్టుబడులు: సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి.

**భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్ లైన్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని కోరారు. ఎల్ఎన్జీ, సీఎన్జీ టెర్మినల్స్‌కు నిధులు: పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని ప్రతిపాదించారు. తెలంగాణ వ్యవసాయ వ్యర్థాల సామర్థ్యాన్ని పెంచుకోవడం: తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి, దానికి ఉపయోగించే సామర్థ్యాన్ని వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు.**

తూర్పు-పశ్చిమ పైప్‌లైన్ సినర్జీ: తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టుబడులను ప్రతిపాదించారు.



### ఇంధన భద్రతపై దృష్టి:

ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని పునరుద్ఘాటించారు. ప్రోయాక్టివ్ విధానాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక సంసిద్ధతతో, భారతదేశం క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు

(మొదటి పేజీ తరువాయి)

**శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రైల్ భవన్‌లో అశ్విని వైష్ణవ్‌తో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుకు 2.0 పథకం కింద తెలంగాణ అభ్యర్థనను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.**



తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని, ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు.

హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులు, పలు దిగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని వివరించారు.

**తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్‌ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలకు సంబంధించి పలు ప్రతిపాదనలను అందించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఎంపీలు బలరాం నాయక్, సురేష్ షెట్కర్, చామల కిరణ్, కుందూరు రఘువీర్ రెడ్డి సహా తదితరులు పాల్గొన్నారు.**

# సిట్ నోటీసులపై స్పందించిన బండి సంజయ్..

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు: బండి సంజయ్‌కు నోటీసులు
- జులై 24న వాంగ్మూలం కోసం సిట్ ఆదేశం
- కేసీఆర్ పాపాల వల్ల నోటీసులు: బండి సంజయ్ ఆగ్రహం
- బీఆర్ఎస్ హయాంలో కుటుంబాల ఫోన్ల ట్యాపి ంగ్: సంజయ్ ఆరోపణ
- ప్రభాకర్ రావు రాకతో సిట్ విచారణలో వేగం
- కాంగ్రెస్ నేతల ఫోన్ల ట్యాపింగ్‌తో రాజకీయ నష్టం



**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఒక్కరిని కూడా వదలకుండా బాధితులందరినీ విచారిస్తున్నారు. విచారణలో భాగంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి గురువారం సిట్ మరోసారి నోటీసులు పంపింది. ఈనెల 24వ తేదీన వాంగ్మూలం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా సిట్ నోటీసులపై బండి సంజయ్ స్పందించారు. గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు.**

హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :

కేసీఆర్ పాపాల వల్లే పోలీసుల నుంచి నాకు లేఖ వచ్చిందని మండిపడ్డారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల నుంచి నాకు నోటీసులు వచ్చాయి. కేసీఆర్ ప్రభుత్వం.. నాతో పాటు నా కుటుంబం, నా సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేయించింది. పడక గదిలో దంపతుల మాటలు కూడా విని.. అనేక మంది జీవితాలను కేసీఆర్ కుటుంబం నాశనం చేసింది. నా తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం మొత్తం పోలీసులకు ఇస్తా' అని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాక తరువాత ఈ కేసు విచారణలో సిట్ మరింత దూకుడుగా ముందుకు సాగుతోంది.

బీఆర్ఎస్ హయాంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, ఫోన్ ట్యాపింగ్ కారణంగా తాము రాజకీయంగానూ నష్టపోయాయని.. గెలవాల్సిన కొన్ని సీట్లలో ఓడిపోయామనేది రాజకీయ నాయకుల వాదిస్తోన్న విషయం తెలిసిందే.

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

### పార్టీలకతీతంగా పేదలకు ఇళ్ల మంజూరు

### సంక్షేమ పథకాల అమలులో రాజీ లేదు

హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :



అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలు చూడకుండా ప్రతీ పేదోడికి ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఎక్కడా రాజీ పడకుండా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం బెల్టు షాపులు పెట్టిస్తే.. తాము వచ్చాక రేషన్ షాపులు పెట్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 5.20 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా చెల్లించి రైతులను ఆదుకున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల్లో భరోసా కల్పించినట్లు తెలిపారు. మరో నాలుగైదు నెలల్లో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కీలక ప్రకటన చేశారు.

అంతకుముందు అశ్వరావుపేట పట్టణాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, సుందరీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం అశ్వరావుపేట రింగ్ రోడ్ నుంచి దొంతికుంట చెరువు వరకు మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలను పలకరిస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



# ఏం జరిగిందో చెప్పాం

### ఎయిరిండియా 'నివేదిక'పై ఏఏఐబీ

అహ్మదాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :

ఎయిరిండియా విమాన ప్రమాదంతోపాటు ఆ ఘటనకు సంబంధించిన ప్రాథమిక దర్యాప్తులోని అంశాలపై వస్తున్న వ్యాఖ్యానాలను 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' ఖండిం చింది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని.. దీనిపై ఒక నిర్ధరణకు రావడం తొందరపాటే అవుతుందని తెలిపింది. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చిన వేళ 'ఏఏఐబీ' ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

"కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు నిరాధారమైన, ధ్రువీకరించని నివేదికల ద్వారా విమాన ప్రమాదంపై ఒక నిర్ణయానికి వచ్చేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. దర్యాప్తు కొనసాగుతున్న దశలో.. ఇటువంటి చర్యలు బాధ్యతారహితమైనవి" అని ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరాధార సమాచారంతో భారత విమానయాన రంగం భద్రత పట్ల ప్రజల్లో ఆందోళనను సృష్టించేందుకు ఇది సమయం కాదని 'ఏఏఐబీ' పేర్కొంది. అసలు ఏం జరిగిందనే దాని గురించి సమాచారాన్ని అందించడమే ప్రాథమిక నివేదిక ఉద్దేశమని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. దర్యాప్తు విశ్వసనీయతను దెబ్బతీసే కథనాలను వ్యాప్తి చేయొద్దని సూచించింది.

విమాన సంబంధిత ఘటనల దర్యాప్తు విషయంలో తమకు మచ్చలేని రికార్డు ఉందని 'ఏఏఐబీ' స్పష్టం చేసింది. 2012లో ఏర్పాటైనప్పటి నుంచి 92 ప్రమాదాలు, 111 ఘటనలను దర్యాప్తు చేసినట్లు పేర్కొంది. ఇప్పుడు కూడా ఎయిరిండియా ప్రమాదంతోపాటు అనేక ఇతర కేసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది. ఏఏఐబీ నిబంధనలు, అంతర్జాతీయ ప్రొటోకాల్స్ ప్రకారం అత్యంత పకడ్బందీగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టం చేసింది.

ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే అహ్మదాబాద్ విమాన ప్రమాదం చోటుచేసుకున్నట్లు 'ఏఏఐబీ' ప్రాథమిక నివేదికలో తేలిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ఘటనపై దర్యాప్తు పూర్తికాకుండానే ముందస్తుగానే పైలట్లను లక్ష్యంగా చేసుకోవడాన్ని 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్' తప్పుపట్టింది. 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్ పైలట్స్' సైతం ముందస్తుగా నిర్ణయాలకు రావడంపై హెచ్చరించింది.

ప్రాథమిక నివేదిక సహజంగానే ఎటువంటి సమాధానాలు అందించదని.. దర్యాప్తు పూర్తయ్యేవరకు సంయమనం పాటించాలని కోరింది.



# సీఎం రాయలసీమ రైతాంగానికి వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇవ్వడంతో కృష్ణమ్మ ఉ రైతు పంట గొంతు తడిపేందుకు పరుగులు తీసింది అనంతరం నీటి వినియోగదారులతో సభ సమావేశమై ముఖాముఖి సమావేశం నిర్వహించి రాయలసీమ రైతాంగానికి వరాల జల్లు కురిపించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..నేను ఈ ప్రాంతంలో పుట్టాను,సీమ రైతుల కష్టాలు,ఇక్కడి కరవు పరిస్థితులు నాకు తెలుసు. పశువులకు గ్రాసం కూడా దొరకని దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయి.ఆ రోజుల్లో రైళ్లల్లో పశుగ్రాసం తెప్పించాం.రాయలసీమ చరిత్ర తిరగరాయాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్.

రాయలసీమకు నీళ్లు రావన్నారు. రాజకీయాలు చేశారు. పెత్తందారులు ఉన్నారు. రాయలసీమ బాగు కోసం టీడీపీ మినహా మిగిలిన నేతలెవ్వరూ ఆలోచన చేయలేదు. రాయలసీమ ప్రాజెక్టులకు నాందీ పలికింది ఎన్టీఆరే,రాయలసీమకు నీళ్లిచ్చిన తర్వాతే చెన్నైకు నీళ్లిస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్టీఆర్. 554 కిలో మీటర్ల మేర హంద్రీ-నీవా కాల్వలను విస్తరించడం అసాధ్యం అని అందరూ అన్నారు.కాల్వల విస్తరణ చేయకుంటే చివరి భూములకు నీరందదు.ఆ భూములకు నీరందించేందుకు రూ. 3890 కోట్లు కేటాయించి విస్తరణ పనులు చేపట్టాం.ఇప్పుడు ఫేజ్-1కు నీళ్లిచ్చాం.. మరో 15 రోజుల్లో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేసేస్తాం.. చివరి భూములకు నీరందిస్తాం.నా సంకల్పానికి ప్రజా ప్రతినిధులు.అధికారులు.. రైతులు.. అందరూ సహకరించారు.. గ్రేట్ జాబ్.. బిగ్ కంగ్రాచ్యులేషన్స్.కృష్ణగిరి, అనంతపురం, జీడిపల్లి, పీఏబీఆర్ వంటి ప్రాజెక్టులకు నీరు అందుతుంది.నాకు సవాళ్లు కొత్త కాదు..అసాధ్యమనుకున్న పనులను పూర్తి చేయడాన్ని నేను సవాలుగా తీసుకుంటాను.

పరిశ్రమను స్థాపించాలంటే నీటి సౌకర్యం కావాలని కియా వాళ్లు అడిగారు.పెనుగొండ సమీపంలో గొల్లపల్లి రిజర్వాయరును 8 నెలల్లో పూర్తి చేసి.. కియా పరిశ్రమ వచ్చేలా చేశాను.6 లక్షలకు ఎకరాలకు పైగా సాగు నీరు.. 33 లక్షల మందికి తాగు నీరు ఇస్తున్నాం.

## రాయలసీమ ప్రజల చిరకాల కలను నేరవెర్చాం

**2019లో ఓ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఒక్క ఛాన్స్ అన్నారు.. ప్రజలూ ఏమారారు.చంద్రబాబు బాగానే చేస్తున్నారు.కానీ ఓసారి ఛాన్స్ ఇచ్చి చూద్దామని అనుకున్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే.. ఐదేళ్ల పాటు,బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడే రాయలసీమ ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిన పార్టీ టీడీపీ. వైసీపీ ఐదేళ్లు అధికారంలో ఉండి కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు.రాయలసీమ అంటూ సెంటిమెంట్ వైసీపీ రెచ్చగొడుతుంది.. కులాల మధ్య చిచ్చు పెడుతుంది.**

## మాటలు చెప్పడం ఈజీ.. కానీ పని చేయడం చాలా కష్టం

హంద్రీ-నీవాపై వైసీపీ ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టిందా..?



కుప్పంలో పెద్ద డ్రామా వేశారు.కాల్వల్లో నీళ్లు లేవు.. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చారు.. డమ్మీ గేట్లు పెట్టి.. నీళ్లిచ్చామన్నారు.అలాంటి డ్రామాలు ప్రజలకు అవసరమా..?అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసింది టీడీపీ.. ప్రాజెక్టులను చెడగొట్టింది వైసీపీ అన్నారు.శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లు.. తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లవచ్చు.దేవుళ్లను కూడా అనుసంధానం చేసి.. జలహారతి ఇద్దాం.. ఈ రకమైన ప్రణాళికలతో తెలుగుదేశం పార్టీ ముందుకెళ్తుద పేర్కొన్నారు. రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసుకోగలిగితే.. రైతుల కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయి.ఢిల్లీలో రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చ జరిగింది.ఇబ్బందులు ఉంటాయి.. రాజకీయాలు ఉంటాయి.. కానీ వీటిని అధిగమించి సమస్యను పరిష్కరిస్తాం.నన్ను తిట్లు తిట్టినా.. శాపనార్థాలు పెట్టినా.. నేను మనస్సుకు తీసుకోను.. వెనకడుగు వేయను.క్లైమోర్ మైన్లే నన్నేమీ చేయలేకపోయాయి.. ఈ విమర్శలు నన్నేం చేయగలవు. సీఎం చంద్రబాబు సమముఖంగా పేర్కొన్నారు.క్లైమోర్ మైన్లే నన్నేమీ చేయలేకపోయాయి.. ఈ విమర్శలు నన్నేం చేయగలవన్నారు.ఒక్క సారి అధికారమిస్తే.. ఐదేళ్లపాటు రోడ్లన్నీ గుంతలు కొట్టారు.వాళ్లు చేసిన గుంతలను పూడుస్తున్నాం.. రోడ్లు వేస్తున్నాం.అభివృద్ధి చేస్తాం.. సంక్షేమం అందిస్తాం.. చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. పెన్షన్ పెంచడానికి వైసీపీకి మనస్సు రాలేదు.. ఐదేళ్లు సమయం తీసుకున్నారు. పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా ఉంటున్నా.. పెన్షన్లను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచాం.

## దివ్యాంగులకు ఆరు రెట్ల మేర పెన్షన్ పెంచాం

రూ. 33 వేల కోట్లకు పైగా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. తల్లికి వందనం చెప్పినట్టు అందరికీ ఇస్తున్నాం.. ఇదీ మా విశ్వసనీయత.పేదలకు తిండి పెట్టడం నేరమా..? గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది.

కూటమి ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లను తెరిపించాం.. పేదవారికి కడుపు నిండా అన్నం పెడుతున్నాం.పేదలకు సంక్షేమం అందించడాన్ని గొప్పగా భావించడం లేదు.. ఓ బాధ్యతగా తీసుకున్నాం అని అన్నారు.పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు లేకుండా పాఠశాలలు నడిపారు.మేం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం. 16 వేల మందికి పైగా టీచర్లను రిక్రూట్ చేసుకుంటున్నాం.కోటి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని చెబుతున్నాం.. ఆశీర్వదించమని కోరుతున్నాం.చిత్తూరులో మామిడి ధరలు పడిపోయాయి.. కిలోకు రూ. 4 అందించి ఆ రైతులను ఆదుకున్నాం. పొగాకు ధర పడిపోతే.. ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది.కోకో ధర పడిపోయింది వారినీ ఆదుకున్నాం.కేంద్రం రైతులకు పీఎం కిసాన్ డబ్బులు వేయగానే.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ డబ్బులు వేస్తుంది.. మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తాం. నిరుద్యోగ భృతిని ఇస్తాం..కుటుంబాలకు భారం కానివ్వం.

## ఉపాధి కల్పిస్తాం..ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం

700కు పైగా ప్రభుత్వ సర్వీసులను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తాం.ముఖ్యమంత్రి చంద్రబాబు సమముఖంగా పేర్కొన్నారు.గతంలో నేను మాత్రమే పరుగులు పెట్టేవాడిని.. ఇప్పుడు నాతో పాటు ప్రజా ప్రతినిధులను.. అధికారులను కూడా పరుగులు పెట్టిస్తాను.ప్రభుత్వం మామిడి రైతులకు అండగా నిలుస్తుంటే.. చిత్తూరు వెళ్లి రోడ్ల మీద మామిడి కాయలు పోసి దుర్మార్గం చేశారు.. కుట్రలు పన్నారు.

వివేకా మరణాన్ని గుండెపోటు అన్నారు.ఆ తర్వాత గొడ్డలి పోటు అని తేలింది.ఆ హత్య నెపాన్ని నాపైనే నెట్టారు.తాను చేసిన నేరాన్ని ఓ ముఖ్యమంత్రి పైనే నెట్టగలిగారంటే.. సామాన్యులు ఓ లెక్కా.వివేకా హత్య కేసులో అరెస్ట్ కాకుండా ఉ ఒడేందుకు కర్నూల్లోనే ఉండి గుండెపోటు డ్రామా ఆడారు.ఇకపై నన్ను మోసం చేయలేరు.. తోక జాడిస్తే.. కత్తిరిస్తా

రాయలసీమలో ముఠా కక్షలను నేనే తుదముట్టించాను.. సొంత పార్టీ వారినైనా నేను వదిలిపెట్టలేదు.సీమలో ముఠాలు లేకుంటే.ఈ ప్రాంతం దేశంలో అద్భుతమైన అభివృద్ధి సాధిస్తుంది.నక్సలిజం వద్దని చెబితే.. నన్ను అంతమొందించేందుకు క్లైమోర్ మైన్లు పెట్టారు.

## ఓ పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం. నాకు రాయలసీమ అంటే నీళ్లు అభివృద్ధి

**లోకేష్ పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చారు. రాయలసీమ డిక్లరేషన్ను అమలు చేస్తాం.సీమలో గతంలో ఎన్నడూ ఇవ్వనంత ఘన విజయాలను.. మెజార్టీలను ఇచ్చారు.. నేను మరిచిపోను. ప్రముఖ పరిశ్రమలను రాయలసీమ జిల్లాల్లో ప్రారంభిస్తాం.కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని ప్రారంభించబోతున్నాం. దేశానికి అవసరమైన డ్రోన్లను ఇక్కడే తయారు చేసే సామర్థ్యం కలిగి ఉన్న కంపెనీలను డ్రోన్ సిటీకి రప్పిస్తున్నాం.**

## కర్నూల్లో హైకోర్టు బెంచ్ తెస్తాం

కడపలో రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని తెస్తాం.. దాన్ని పూర్తి చేస్తాం.ఇవన్నీ చేయాలంటే ప్రజల సహకారం కావాలి. సర్వమంగళపాడు లిఫ్ట్ కావాలని స్థానిక ఎమ్మెల్యే అడిగారు.. దీని కోసం రూ. 60 కోట్లు కేటాయిస్తున్నాం.

## మోడల్ స్కూల్ ఇస్తున్నాం.. ఆస్పత్రిని ఆధునీకరిస్తాం.

ఇవే కాదు.. నేను చాలా చేయాలని అనుకుంటున్నా.. కానీ గల్లా పెట్టె ఖాళీగా ఉంది.కానీ కష్టపడి ఆదాయాన్ని పెంచుతా.. పేదలకు పంచుతా.. అందరికీ న్యాయం చేస్తాం.పరిశ్రమలు పెట్టడానికి చాలా మంది ముందుకు వస్తున్నారు.. కానీ గతంలో ఉన్న భూతం మళ్లీ వస్తే మా పరిస్థితేంటీ అని అడుగుతున్నారు.

ఆ భూతాన్ని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని చెబుతున్నా.. మీరు నా మాట నిలబెట్టాలి.కులం తిండి పెడుతుందా అని ఆలోచించాలి.

మతం అనేది ఓ విశ్వాసం.ప్రజల జీవితాలను మార్చేది రాజకీయాలు.గత ఐదేళ్లు ప్రజలు బిక్కు బిక్కుమంటూ భయంగా బతికారు.నేను అభివృద్ధి యజ్ఞం చేస్తున్నా.. అందరూ బాగుండాలని కోరుకుంటున్నాను.కొందరు రాక్షసులు నేను చేసే యజ్ఞ ఫలాలు అందకుండా చేస్తున్నారు.నిన్ననే ఢిల్లీలో నీటి వివాదాలపై చర్చలు జరిగాయి.తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు.ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరిద్దాం.తెలంగాణ.. ఏపీ రెండూ రాష్ట్రాలూ బాగుండాలి.గోదావరి బోర్డు హైదరాబాదులో.. కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నాం.శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులు చేస్తాం.అవసరమైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పాను.. నదుల అనుసంధానానికి సహకరించమని కోరాను.రాయలసీమకు ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలి.. కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునేలా నీటి సౌకర్యం కల్పించాలి. ఇదే నా లక్ష్యం.వేదావతిని పూర్తి చేసి ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకు ఉపయోగపడుతుంది. పనులు పూర్తి చేస్తాం. ఘోరకల్లు మరమ్మతులు కూడా 96 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అలగనూరు బండ్ 2021 దిగిపోతే ఆ ప్రభుత్వం ఏమీ చేయలేదు...రూ. 36 కోట్లు మంజూరు చేసి పూర్తి చేస్తాం.

## ఇక్కడి నుంచి చిత్తూరుకు నీళ్లు వెళ్లాలి.

అడవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు తీసుకెళ్తాంఅ పనులు కూడా చేపడతాం. ఈ ఏడాది ఏ విధంగా కుప్పంకు నీళ్లు వెళ్తున్నాయో...వచ్చే ఏడాది చిత్తూరుకు నీళ్లు అందిస్తాం అనిముఖ్యమంత్రి చంద్రబాబు వరాలు కురిపించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మంత్రా శివానందరెడ్డి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త పరిరక్షణలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర రాజకీయ ప్రముఖులు నంద్యాల జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఘన స్వాగతం పలికారు. సీఎం పర్యటన నంద్యాల జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో సీఎం పర్యటన విజయవంతం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఉమ్మడి కర్నూలు జిల్లా జెడ్పిటిసిలు ఎంపీటీసీలు, సర్పం చులు,ముఖ్య కార్యకర్తలు,అన్ని శాఖల అధికారు లు, నంద్యాల కర్నూలు జిల్లా పోలీసు ఉన్నత అధికారులు ఆత్మకూర్ డిఎస్పి ఇతర సీఐలు ఎస్సైలు, నందికొట్కూర్ పట్టణ సీఐ, రూరల్ సీఐ పలుచక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4 స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
శుక్రవారం, హైదరాబాద్
18.07.2025
epaper.expresstelugudaily.com

# 23న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు పిలుపు



**మహబూబాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
ఈనెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,జరిగే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ఉ పాధ్యక్షుడు బోనగిరి మధు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు,ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య స్మారక భవన్లో ఎస్ ఎఫ్ఐ,పిడిఎస్.యు ,ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యా శాఖ మంత్రి లేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని మరిచారని అన్నారు.కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చిట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్లు ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలేజీ హాస్టల్లకు సొంత భావనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓలు నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేయాలని అన్నారు.లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ ,పిడిఎస్యూ జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు సుశ్మాంత్, విజయ్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంఘం నుండి వట్లంగారి దత్తు, నిఖిల్ గౌడ్ తొలగింపు

**కామారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
సాప శివరాములు, నీల నాగరాజు బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, కుంబాల లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారోజు మోహణాచారి జిల్లా సలహాదారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ అనే వ్యక్తులు బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు, కాలేజీలు,హాస్టల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని, వారు గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు.కేవలం వసూల్లే లక్ష్యంగా తిరుగుతున్న వారికి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు.ఎక్కడైనా బీసీ సంఘం పేరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం.త్వరలోనే బాన్సువాడ,ఎల్లారెడ్డి లో బీసీ విద్యార్థి,యువజన,సంక్షేమ సంఘాల పాత కమిటీలు రద్దు చేస్తున్నామని ఎవరైన సంఘంలో నిజాయితీగా చేసే వాళ్ళు ఉంటే సంప్రదించగలరని కోరారు.

## ఒక మంచి మాట!

నాలుగు అక్షరాలే
ఒక కోట ఆ కోటలో పరిమళించే
అక్షరాల సిరిమల్లెతోట..."మంచి మాట"!

అందులో ప్రతి పదం ఆణిముత్యమే...
ప్రతిరోజూ "గాయత్రీ మంత్రంలా"జపిస్తే
మనకు విజయాలే...ఘన విజయాలే...!

వద్దు పోలికలు...
ఎదుటివారిని మించిన
వారమవ్వాలనే తపన కాదు
గతాన్ని మించి...వర్తమానాన్ని
గొప్పగా తీర్చిదిద్దాలి...
అప్పుడే భవిష్యత్తు బంగారుమయం..!

రేపటి పని...ఈరోజు చెయ్యాలి...
ఈరోజు పని...ఇప్పుడే చెయ్యాలి...
అలాగే చేసినవారికే
విజయలక్ష్మి విజయ విందుకు
ఆహ్వాన పత్రం ఇస్తుంది..!

కోరికలు కలగగానే
అవకాశాలు రాకపోవచ్చు
కానీ చేతికి చిక్కిన చేపలను
చెరువులో వదిలినట్లుగా...
వచ్చిన అవకాశలను వదిలేయొద్దు..!

అందిన అవకాశాన్ని
సద్వినియోగం చేసుకోవాలి...
రానిది - సృష్టించుకోవాలి...
విజయ శిఖరాన్ని అధిరోహించాలి...
విశ్వవిజేతగా నిలవాలి..!

ఒకే ఒక్కసారి
ఎగిరి పైకి వెళ్లాలని అనుకోవద్దు
కానీ మొక్కలా ఎదగాలి...
పక్షిలా ఎగరాలి...అంతే కాదు -
లక్ష్యాన్ని ఖచ్చితంగా నిర్దేశించుకొని
గట్టిగా ప్రయాణం కొనసాగించాలి..!

వేలమైళ్ళ ప్రయాణం
ఒక్క అడుగుతోనే...
ఎంతో గొప్ప కార్యక్రమం
ఒక్క ప్రయత్నంతోనే...
సాధ్యమని చరిత్ర ఘోషిస్తుంది..!

అంతే కాదు...
ఒక మంచి మాట
ప్రతి మనిషి అధరాలపై
అద్దిన ప్రేమ పరిమళమే...
నుదుటన దిద్దిన కుంకుమ తిలకమే..!

రచన:
కవిరత్న , సాహిత్యధీర సహస్రకవి భూషణ్
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్



# కాంగ్రెస్ పార్టీకి సైనికుడిగా పని చేయాలి

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
### చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కావాలి గోపాల్ కి సన్మానం



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కావాలి గోపాల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కావాలి గోపాల్ ని సన్మానించడం జరిగింది.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి ప్రతీ గ్రామంలో జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపొందే విదంగా కాంగ్రెస్ పార్టీ సైనికుడిగా పని చేయాలనీ కోరడం జరిగింది.అదే విదంగా కాంగ్రెస్ పార్టీలో మారేంతగానో కష్టపడి పని చేసి ప్రజల్లో మంచి పేరు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ కమిటీ అధ్యక్షులు కావాలి మాట్లాడుతూ నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీకి మరో ఎంతో బలోపేతం చేస్తానని కార్యకర్తలతో ప్రజలతో కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,మండల యూవజన విభాగం అధ్యక్షులు రాము,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చెన్నయ్య,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పరిగి రాములు, యాదయ్య,ప్రధాన కార్యదర్శి నర్సింలు,యూవజన కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు పరిగి నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యలు పరిష్కారం చెయ్యాలి

### ఎస్టీ కమిషన్ మెంబెర్‌కు వినతిపత్రం అందజేసిన గిరిజన సంక్షేమ సంఘం

**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
గురువారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి విచ్చేసిన జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాట్రోత్ హుస్సేన్ నాయక్, కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీల డి.ఐ.సి పెండింగ్ సబ్సిడీ రుణాలను, 2020-2021 సంవత్సరానికి చెందిన గిరిజన శాఖలో ఓనర్ కన్ డ్రైవర్,గిరిజన సంక్షేమ ప్రభుత్వ సబ్సిడీ పథకాలను అమలు చేయాలని, గిరిజన తాండల్లో రేషన్ షాపులను ఏర్పాటు చెయ్యాలని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ చౌహన్,మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్,అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు కొండాపురం జగన్‌లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### పెద్దేముల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ అవుట్
### లబ్ధిదారులు నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి
### నిరుపేదలను ఆదుకొంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
### కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.ఎల్లా రెడ్డి

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
నిరుపేదలకు ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.ఎల్లా రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో స్థానిక నాయకులు,లబ్ధిదారులతో కలసి లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ అవుట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.ఎల్లా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను నిజం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా తాండూరు నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలను పెద్ద మనస్సుతో ఆదుకొంటున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు హౌసింగ్ అధికారులు సూచించిన నియమ నిబంధనలు ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ఎండీ.రియాజ్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల ఆనందం,ఏక్బాల్,పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి ఎండి.ఫయాజ్,పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప, కారోబార్ నర్సి రెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# బీడు భూములకు సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
మెదక్ జిల్లా రేగోడ్ మండల్ లో సింగూర్ నీటి ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం మంత్రి దామోదర్ రాజా నరసింహ ఆదేశాలతో సర్వే పనులు రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు,రేగోడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేదలకు అందుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్ పిసిసి మెంబర్ కిషన్ తెలిపారు గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..అందోల్ నియోజకవర్గం లోని రేగోడు అల్లాదుర్గం టేక్మాల్ మండలాల్లో బీడు భూములు సాగులోకి తేవడానికి సింగూర్ జనాలను అందించేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేయించారని అన్నారు.సింగూరు జలాలను ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అందుకు కోటి ఎనిమిది లక్షలు నిధులు మంజూరు చేయించారని అన్నారు రేగోడు మండలంలోని పదివేల ఎకరాలకు సాగునీరు అందం ఉందని వారు తెలిపారు. దోసపల్లి పల్లె ప్రకృతి వనం ధ్వంసంను ఖండించారు.ఈ సంఘటనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నిందిస్తే ఊరుకునేది లేదని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్ల పట్టాలు ఇచ్చిన స్థలంలోనే టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసిందని అన్నారు.దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలలో ప్రకృతి వరాన్ని ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ నాయకులపై కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైగోడ్ మాజీ ఎంపిటిసి నరేందర్, ప్రియ్య నాయక్, శ్రీధర్ గుప్తా,చోటు మియా,రాధా కిషన్, శ్రీనివాస్ రెడ్డి, సంగమేశ్వర్,నర్సింలు తదితరులు ఉన్నారు.






# పాకాల అడవిలో జిట్ట పులి దాడిలో లేక దూడ మృతి

**సిరికొండ, స్నేహిత ఎక్స్ ప్రెస్:**

నిజామాబాద్ జిల్లా సిరికొండ రేంజ్ పరిధిలో పంది మడుగు సెక్షన్ లో పాకాల సౌత్ బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 495 అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులకు అందిన సమాచారం మేరకు జిల్లా అటవీ అధికారి నికిత,డివిజనల్ అధికారి భవాని శంకర్,రేంజ్ అధికారి రవీందర్,ఫారెస్ట్ సిబ్బంది అటవీ ప్రాంతంలో పరిశీలించగా పాకాలకు చెందిన తేజ వత్ బాలుకు చెందిన లేగ దూడ మృతి చెందినట్లు గమనించి పరిశీలించగా,అట్టిలేగ దూడ జిట్టపులి దాడిలో మృతి చెందినట్లు నిర్ధారణ చేశామని అన్నారు.అట్టిలేగ దూడను సిరికొండ వెటర్నర్ అసిస్టెంట్ డాక్టర్. సర్జన్ తో పోస్టుమార్టం నిర్వహించి, పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం అటవీ శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించగలమని అటవీ అధికారులు తెలిపారు.గ్రామ ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు.అటవీ ప్రాంతంలోకి అనుమతి లేకుండా వెళ్లరాదు. పశువుల కాపరులు 10 గంటల నుండి 4 గంటల వరకు కొద్ది దూరంలో పశువులను మేపాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. అటవీకి ఆనుకొని ఉన్న వ్యవసాయదారులు గుంపులు గుంపులుగా శబ్దాలు చేస్తూ పొలం పనులకు వెళ్లాలని తెలిపారు. పంట పొలాల దగ్గర కరెంటు వైర్లను బిగించరాదు.జిట్టా పులి పాదముద్రలు కనబడితే సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వన్యప్రాణులకు హాని తలపెట్టినట్లయితే అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిరికొండ రేంజ్ అధికారి బి.రవీందర్ తెలిపారు.



# బోనం ఎత్తిన నిజామాబాద్ సిపి

**ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగ**

**తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి నిదర్శనం బోనాలు**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**

**సిరికొండ, స్నేహిత ఎక్స్ ప్రెస్:**

నిజామాబాద్ జిల్లాలోని ఓల్డ్ కలెక్టరేట్ పరిధిలో ఆనవాయితీగా వస్తున్న బోనాల పండగను బుధవారం నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ హాజరై బోనమెత్తారు.ఈ సందర్భంగా సాయి చైతన్య మాట్లాడుతూ..బోనాలు అనేవి మన తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి నిదర్శనం అని అన్నారు. అమ్మవారికి పెట్టేటటువంటి నైవేద్యం ఎంతో పవిత్రంగా ఉ ంటుందని అన్నారు. అమ్మవారు ప్రజలందరినీ ఆశీర్వదించాలని, అందరికి సుఖసంతోషాలు ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు.ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు, వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్‌కాంగ్రెస్‌కు 25% రిజర్వేషన్ ఇవ్వాలి

**యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి**

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్ఠానం కృషి చెయ్యాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి అన్నారు.యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.




ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం,సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉ ండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్,యన్.ఎస్.యుఐ పాత్ర మరువలేనిదని చెప్పారు. బిఆర్ఎస్,బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్,యన్.ఎస్.యుఐ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్, యన్.ఎస్.యుఐ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు.యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జహీరాబాద్ అసెంబ్లీ యన్.ఎస్.యుఐ అధ్యక్షుడు విష్ణు,జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,సుభాష్ యాదవ్,సునీల్,రాఘవేంద్ర ముదిరాజ్ మరియు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్, నందకిశోర్,మాణిక్,తదితరులు పాల్గొన్నారు.

# మండలం పిఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడిగా ఆర్.శ్రీనివాస్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

సిరికొండ మండల పిఎంపి ఆర్ఎంపీ,వైద్యుల సమావేశం ఏర్పాటు చేసుకొని మండల అధ్యక్షుడు ఎన్నుకున్నారు. మండల పిఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడిగా పి.శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్ లు పోటీ పడగా ఎలక్షన్ ఆఫీసర్ గా నాగరాజు వీరి ఇరువురి మధ్య ఎలక్షన్ నిర్వహించగా ఆర్.శ్రీనివాస్ (కొండాపూర్ )31 ఓట్లతో గెలుపొందగా పి.శ్రీనివాస్ (మైలారం)కు 10 ఓట్లు రావడం జరిగింది.అనంతరం మండల పిఎంపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..పీఎంపీలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.రాష్ట్ర జిల్లా కమిటీకి అందుబాటులో ఉండి వారు చెప్పే అడుగుజాడల్లో నడుచుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పులకం మోహన్,జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మిరాజ్యం, కోశాధికారి ముత్తన్న,నాగరాజ్, పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

# సింగూరు జలాలతో టేక్మాల్ మండల ప్రజలకు 8వేల ఎకరాలకు సాగునీరు

**అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి**

**అల్లాదుర్గం, స్నేహిత ఎక్స్ ప్రెస్:**

అల్లాదుర్గం మండలానికి సింగూర్ సాగు నీరు అందించాలనే తపనతో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులను మంజూరు చేయించి మాట నిలబెట్టుకున్నారని టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన టేక్మాల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు టేక్మాల్,అల్లాదుర్గం,రేగోడ్, వట్ పల్లి మండలాల రైతులకు సింగూరు జలాలను అందించనున్నారని ఆయన



స్పష్టం చేశారు.పెద్దరెడ్డిపేట బ్లాక్ లెవల్ సర్వే నిర్వహించడం ద్వారా ఆందోల్,వట్పల్లి రేగోడ్ అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల్లోని 40,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వివరణాత్మక సర్వే నిర్వహించడం కోసం ప్రభుత్వం రూ.110.50 లక్షల ప్రస్తుత ఏజెన్సీకి (రూ.1210.11 లక్షల ఒప్పందంతో అప్పగిచ్చిందన్నారు.ఈ సమావేశంలో మండల నాయకులు బలరాం,బాల కిషన్,శ్రీశైలం, మధు, మద్దూరి సురేష్ గౌడ్,జైపాల్ నాయక్,కెస్య నాయక్,నర్సారెడ్డి, సుభాష్ రావు,మల్లారెడ్డి, సత్యనారాయణ,సంగమేశ్వర్ గౌడ్, మజార్,మహేశ్వర్ రెడ్డి, బిక్షపతి,నారాయణ,భూమి రెడ్డి, శ్రీధర చారి,సేవాలాల్,యూసుఫ్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనం ధ్వంసం

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

రేగుడు తెలంగాణ గత ప్రస్తుత ప్రభుత్వాలు పర్యావరణ హితంకై ఎన్నో కార్యక్రమాలు కార్యక్రమాలు చేపడుతుండగా,రేగోడు మండలం దోస్పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ధ్వంసం అయింది. పల్లె ప్రకృతి వనాన్ని రాత్రికి రాత్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ధ్వంసం చేశారంటూ మండల బిఆర్ఎస్ ప్రెసిడెంట్ బుచ్చయ్య,నాయకులు గుర్నాథ్ రెడ్డి మండల అధికారులకు ఫిర్యాదు చేశారు.సర్వేనెంబర్ 1 లో 20 గుంటల స్థలంలో 2021లో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని రాత్రికి రాత్రి జెసిబి లతో కాంగ్రెస్ పార్టీ లీడర్ ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మరియు మండల అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని,తనను రాజకీయంగా నష్టపరిచేందుకు బిఆర్ఎస్ నాయకులు పన్నిన పన్నాగం అని అన్నారు.తానే చేసినట్టుగా ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించాలని అన్నారు.

# పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

రేగోడు పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జావిద్ అన్నారు గురువారం రేగోడు మండలంలోని జగిత్యాల గ్రామ శివారులో పత్తి పంటను కూరగాయ పంటలను పరిశీలించారు.పత్తి పంటలో రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని రైతులకు సూచించారు.రసం పీల్చే పురుగుల నివారణకు ఫ్లోనికమిడ్ 60గ్రామ్ లేదా ఏసీటమీప్రైడ్ 40గ్రామ్ మందుని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.కూరగాయల పంటలను పరిశీలించి తగు చర్యలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.







# తండాలకు ఇప్పటికీ రోడ్లు లేకపోవడం అధ్వానం

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైన తాండలకు ఇప్పటివరకు రోడ్లు లేకపోవడం సిగ్గుచేటని కమిషనర్ అన్నారు. బంగారు తెలంగాణలో రోడ్డు లేని తాండలు ఉన్నాయని అంటున్నారు ఇదే నిదర్శనం అన్నారు. ఎక్కడున్నా రాజకీయ నాయకులకు,అధికారులకు చలనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇక్కడ ఉన్న నాయకులు ఓట్లు వేసుకుంటారు పనులుమాత్రం చెయ్యరు అన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని తెలపడం ఏమిటని,వాళ్లకు ఎక్కువ అనుకూలం డబ్బులు ఇస్తే కాంట్రాక్టర్ ముందుకు వస్తారని తెలిపారు.నేషనల్ కమిటీ షెడ్యూలు ఫిర్యాదు రావడం జరిగిందని అన్నారు.సంగారెడ్డి జిల్లాలో కొన్ని గ్రామాలు,తండాల్లో అనేక సమస్యలు ఉన్నాయని కంప్లీట్ లు వస్తే రావడం జరిగిందన్నారు.వాళ్లు ఇచ్చిన ఫిర్యాదు కంటే మరీ అధ్వానంగా రోడ్లు ఉన్నాయన్నారు.

# అమ్మ పేరు మీద ఒక మొక్క నాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో గురువారం వన మహోత్సవం సందర్భంగా విద్యార్థి విద్యార్థినులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పూల మొక్కలు, పండ్ల మొక్కలు,ఆయుర్వేదిక్ మొక్కలను సుమారు 200 మొక్కలు నాటామని కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజీవ్ రెడ్డి తెలిపారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ..అమ్మ పేరు మీద మొక్క నాటామని ప్రతి ఒక్కరూ నాటాలని ప్రజలకు సూచించారు.మొక్కలు నాటడమే కాదు దానిని సంరక్షించాలని విద్యార్థులు అన్నారు. మొక్కలు పెరగడం వల్ల చెట్లయి వర్షాలని ఇస్తున్నాయి,మనిషి బ్రతకడానికి కావలసిన ఆక్సిజన్ ఇస్తుంది, చెట్టు నీడను ఇస్తుందని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ..వనమూత్సవంలో భాగంగా విద్యార్థులు తల్లి పేరు మీద మొక్క నాటడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు ప్రాక్టికల్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. చెట్లు నాటడం వల్ల మన ఆరోగ్యానికి,పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడతాయని అన్నారు. పిల్లలకు చిన్నప్పటినుండి చెట్లను సంరక్షించలనే భావన నేర్పించాలని అన్నారు.అందులోని భాగంగా పాఠశాల కళాశాలలో 6 మొక్కలు నాటాలని ఉద్దేశంతో ఈరోజు వరకు 200 మొక్కలు నాటామని తెలిపారు. దీనికి సహకరిస్తున్న ఎంపీడీవో కె ఆర్ మనోహర్ రెడ్డి,ఎంఈఓ రాములు, ఉపాధ్యాయ బృందానికి, ఉపాదామి కూలీలకు కృతజ్ఞతలు తెలిపారు.

Prinited, Published and owned by **Rathod Vinod Kumar** , Printed At **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town, Hyderabad Road, Sangareddy District, Telangana State 502220, Editor : **Rathod Vinod kumar**, **RNI**. No. APTEL/2009/29308, Cell: 9550021491, 8341021491, Email: expresstelugudaily@gmail.com